క్లుప్తంగా

5న పౌర్ణమి గరుడసేవ

తిరుమల: తిరుమలలో 5వ తేదీ పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరుగనుంది. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన మలయప్ప స్వామివారు గరుడ వాహనంపై కొలువుదీరి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. అలాగే రామకృష్ణ తీర్థ ముక్కోటిని ఘనంగా నిర్వహించనున్నారు. పురాణాలపరంగా తిరుమలలో 3.50 కోట్ల పుణ్యతీర్థాలు ఉన్నాయి. వీటిలో స్వామి పుష్కరిణి తీర్థం, కుమారధార తీర్థం, తుంబురు తీర్థం, శ్రీరామకృష్ణ తీర్థం, ఆకాశగంగ తీర్థం, పాపవినాశన తీర్థం, పాండవ తీర్థం ప్రధానమైనవి. ఇందులో స్నానం ఆచరించిన భక్తులు ముక్తి పొందుతారని ఆర్యోక్తి. శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి ప్రతి ఏటా మాఘ మాసంలో నిర్వహించడం ఆనవాయితీ. ఈ తీర్థం స్వామి ఆలయానికి 6 మైళ్ల దూరంలో ఉంది. పౌర్ణమినాడు రామకృష్ణ తీర్థ పర్వదినాన్ని అర్చకులు అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు.

చురుగ్గా అభివృద్ధి పనులు



భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలో తుడా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజినీర్ రాజాజీ తెలిపారు. ఆయన గురువారం దీన్‌దార్లపల్లెలో చేపట్టిన సిమెంటు రోడ్డు పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తుడా నిధులతో రోడ్లు, ధ్యాన మందిరాలు, జగనన్న సమావేశ మందిరాలు, గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్ల పనులు చేపట్టినట్టు తెలిపారు.

తిరుపతి బస్టాండ్‌లో పార్కింగ్ సెంటర్లకు టెండర్లు

తిరుపతి అర్బన్: తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో ఖాళీగా ఉన్న రెండు స్కూటర్ పార్కింగ్ సెంటర్లకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్టు అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామచంద్రనాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట వరకు తిరుపతి డీపీటీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండర్లు ఖరారు చేస్తామని పేర్కొన్నారు. దరఖాస్తు జీఎస్టీతో కలిపి రూ.1770 చెల్లించాలని తెలిపారు. అదనపు సమాచారం కోసం 7382874708, 9959225684లో సంప్రదించాలని కోరారు.

ముగిసిన అవగాహన సదస్సు

తిరుచానూరు: ఎస్వీయూ వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 21వ శతాబ్దపు జీవశాస్త్రం అవకాశాలు అనే అంశంపై చేపట్టిన అవగాహన సదస్సు గురువారం ముగిసింది. ఎస్వీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి, శాస్త్రవేత్తలు మాట్లాడుతూ 21వ శతాబ్దపు జీవశాస్త్ర సాంకేతికత అంశాలు, జీవశాస్త్రంలోని ఆధునిక పోకడలు, సాంకేతిక, విప్లవాత్మక మార్పుల గురించి తెలియజేశారు. అనంతరం అధ్యాపకులు, పరిశోధకులకు సర్టిఫికెట్లు అందజేశారు. నాగలక్ష్మిదేవమ్మ, మనోహర్ ఆచారి, వృక్షశాస్త్ర విభాగాధిపతి సావిత్రమ్మ, ఎస్‌డీఎస్.మూర్తి పాల్గొన్నారు.

తిరుపతిలో ట్రాఫిక్ కష్టాలకు చెక్



హీరో హోండా షోరూం వద్ద మాస్టర్ ప్లాన్ రోడ్డును పరిశీలిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్లు

- చురుగ్గా మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులు
- మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి తుడా: నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికే మాస్టర్ ప్లాన్ రోడ్లను చేపట్టినట్టు మేయర్ శిరీష అన్నారు. ఆమె గురువారం కమిషనర్ హరికృష్ణ, ఉప మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్ర నారాయణ, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కమిషనర్ హరికృష్ణ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ రోడ్లతో నగర విస్తరణతోపాటు ట్రాఫిక్ సమస్య తీరుతుందన్నారు. రోడ్ల అభివృద్ధికి తుడా ద్వారా సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులతో కలిసి ప్రతిరోజూ పరిశీలన చేస్తున్నట్టు తెలిపారు. అదనపు కమిషనర్ సునీత, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, అమర్నాథ్ రెడ్డి, నరేంద్ర, తమ్ముడు గణేష్, ఉమా అజయ్, అనిల్ కుమార్, కో ఆప్షన్ మెంబర్ ఇమామ్, అధికారులు యం.ఈ.వెంకట్ రామిరెడ్డి, డీఈ విజయ్ కుమార్ రెడ్డి, ఏసీపీ షణ్ముగం పాల్గొన్నారు.

యాంత్రీకరణతో అధిక దిగుబడి



డ్రోన్‌తో మందు పిచికారీ చేస్తున్న అధికారులు

తిరుపతి రూరల్: యాంత్రీకరణతో పంటల దిగుబడి పెరుగుతుందని ఏవో సంగన మమత తెలిపారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పర్యవేక్షణలో తిరుపతి రూరల్ మండలం పైడిపల్లి పంచాయతీలో గురువారం రైతులకు డ్రోన్‌ల ద్వారా పురుగు మందుల పిచికారీని వివరించారు. ఆమె మాట్లాడుతూ భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి రైతులకు ఉపయోగపడేలా పలు పరికరాలను అందుబాటులోకి తీసుకువస్తోందన్నారు. ఇందులో భాగంగా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో పురుగు మందులు పిచికారీ చేసేందుకు డ్రోన్‌లను రూపొందించినట్లు తెలిపారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో రాస్ కేవీకేను ఇందుకోసం నోడల్ ఏజెన్సీగా ఎంపిక చేసినట్లు వివరించారు. రాస్ కేవీకే కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రోన్ ద్వారా మందు పిచికారీ చేసేందుకు ఎకరాకు ఆరు నుంచి ఎనిమిది నిమిషాలు పడుతుందని తెలిపారు. ఎకరాకు 10 లీటర్ల నీరు సరిపోవడంతో పాటు సాధారణ పద్ధతిలో వినియోగించే మందులో 75 నుంచి 80 శాతం సరిపోతుందన్నారు. వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, శాస్త్రవేత్త రాంకుమార్, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, ఈశ్వరయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు సోమశేఖర్‌బాబు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా టౌన్ బ్యాంకు అభివృద్ధి



టౌన్ బ్యాంకు ఆవిర్భావ దినోత్సవంలో మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణ, చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి

తిరుపతి మంగళం: తిరుపతి టౌన్ బ్యాంకును వైఎస్సార్ సీపీ పాలక వర్గం చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేస్తోందని మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతి టౌన్ బ్యాంకు 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1918లో బ్యాంకును స్థాపించిన చక్రవర్తి కృష్ణమాచార్యులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలకవర్గం పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున రుణాలు ఇవ్వడంలో చొరవ చూపుతోందన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ గత పాలకవర్గాలు టౌన్ బ్యాంకును భ్రష్టుపట్టించినట్టు ఆరోపించారు. ఘన చరిత్ర కలిగిన టౌన్ బ్యాంకు వందేళ్ల పండుగను వైఎస్సార్ సీపీ పాలక వర్గంలోనే నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఎండీ ప్రభావతి, వైస్ చైర్మన్ వాసుయాదవ్, డైరెక్టర్లు పోలిరెడ్డి నాగిరెడ్డి, వేమూరి జ్యోతిప్రకాష్, కడపగుంట అమరనాథ్‌రెడ్డి, అనీల్‌రాయల్, మబ్బు నాదమునిరెడ్డి, వెంకటేష్‌రాయల్, మారేల బ్రహ్మానందరెడ్డి, మాకం చంద్రయ్య పాల్గొన్నారు.



శ్రీవారిని దర్శించుకున్న శ్రీసిటీ జీఎం కుటుంబం

శ్రీసిటీ జీఎం రామచంద్రారెడ్డి కుమార్తె వినీష, దీపక్‌రాజ్ పెళ్లి గురువారం జరిగింది. అనంతరం కొత్త దంపతులు, కుటుంబ సభ్యులు శ్రీవారిని దర్శించుకున్నారు. –తిరుమల

నేడు అన్నమయ్య సంకీర్తన విభావరి

తిరుపతి కల్చరల్: శ్రీదివ్యాంగ్ సేవా కేంద్రం, ఉయ్ సపోర్టు చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా శుక్రవారం సాయంత్రం మహతి కళాక్షేత్రంలో అన్నమయ్య సంకీర్తన విభావరి నిర్వహించనున్నట్టు శ్రీదివ్యాంగ్ సేవా కేంద్రం ఆర్గనైజర్ మునిలక్ష్మి తెలిపారు. ఆమె గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. దివ్యాంగుల్లో ఉన్న ఆసక్తిని ప్రేరేపించి సంకీర్తనలు ఆలపించేలా కృషి చేస్తున్నామన్నారు. ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ తహసున్నీసా బేగం, శ్రీదివ్యాంగ్ సేవా కేంద్రం వ్యవస్థాపక చైర్మన్ టి.సోమశేకర్, శిరీష పాల్గొన్నారు.

ఆదర్శంగా మల్లంగుంట అభివృద్ధి

- ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్: మల్లంగుంట పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్టు ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం పంచాయతీలో గడప గడపకూ మహా పాదయాత్ర చేపట్టారు. ఆయనకు సర్పంచ్ జానకిరామచంద్రయ్య, ఉప సర్పంచ్ జయచంద్రారెడ్డి ఘన స్వాగతం పలికారు. ఆయన ముందుగా హరిజనవాడలోని వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ మల్లంగుంట పంచాయతీలో 26 సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.1.17 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అలాగే రూ.1.35 కోట్లతో పలు భవనాల నిర్మించినట్టు చెప్పారు. రూ.44 లక్షలతో వినాయక నగర్, హరిజనవాడ, అంబేడ్కర్ కాలనీ, జర్నలిస్టుల కాలనీలో కాలువల నిర్మాణం చేపట్టామన్నారు. రూ.45 లక్షలతో మురుగు కాలువ అవుట్ లెట్‌కు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇలా ప్యామిలీ పార్కు నిర్మాణానికి రూ.41 లక్షలు ఖర్చు చేశామన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమ సమస్యలు ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, నాయకులు అజయకుమార్ రెడ్డి, మునస్వామి రెడ్డి, రామచంద్రయ్య, ఎంపీటీసీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

11 నుంచి కల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలో వెలసిన కల్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 11 నుంచి 19 వరకు నిర్వహించనున్నట్టు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. ఆయన గురువారం తన కార్యాలయంలో బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 11న ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 15న గరుడ వాహనం, 18న రథోత్సవం, 19న చక్రస్నానం నిర్వహిస్తామన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగంపై శిక్షణ

తిరుపతి కల్చరల్: ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురువారం రాస్ భవన్‌లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగంతో ఉపాధిపై శిక్షణ ఇచ్చారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి రీసైక్లింగ్ చేసి కొత్త ప్లాస్టిక్ వస్తువులను ఎలా తయారు చేయాలి అనే విషయాలను వివరించారు.

ఎమ్మెల్యే పెళ్లి కానుక పంపిణీ



రామచంద్రాపురం: మండలంలోని కుప్పం బాదూరులో త్వరలో వివాహం చేసుకోనున్న స్వాతికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెళ్లి కానుక పంపించారు. వాటిని గురువారం యువతి తల్లిదండ్రులు పుష్పమ్మ, నరసింహారెడ్డికి ఎంపీటీసీ కృష్ణవేణమ్మ, పీహెచ్‌సీ చైర్మన్ రామచంద్రారెడ్డి, నాయకులు మారయ్య, భాస్కర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి అందజేశారు.

రెటీనా వైద్య శిబిరానికి స్పందన



తిరుపతి కల్చరల్: తిలక్ రోడ్డులోని సాయి సుధా కంటి ఆస్పత్రిలో గురువారం ఉచిత రెటీనా వైద్య శిబిరం నిర్వహించారు. 50 మందికిపైగా ఉచిత పరీక్షలు చేశారు. డాక్టర్ సాయిసుధ మాట్లాడుతూ మధుమేహం ఉన్నవారిలో డయాబెటిక్ రెటినోపతి అనే కంటి వ్యాధి వస్తుందని, వారు 3 నెలలకొకసారి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.





రూ.2 లక్షల విరాళం



చెక్కు అందజేస్తున్న అప్పనేని అమర్‌నాథ్‌రెడ్డి దంపతులు

చంద్రగిరి: గ్రామదేవత మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునర్ నిర్మాణానికి దాతలు పెద్ద ఎత్తున విరాళాలు ఇస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం చంద్రగిరికి చెందిన అయప్పనేని అమర్‌నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,01,116, తిరుపతి రూరల్ మండలానికి చెందిన రెడ్డెప్పగారి చంద్రశేఖర్ రెడ్డి రూ.లక్ష ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. వారికి అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: TIRUPATI

I.P. No:32 of 2019

M.Kiran kumar ...Petitioner

Vs

V.Sujanadevi and another...... ...Respondents

Notice to Respondent No.1

To- R1 V.Sujanadevi W/o late V.Ravi D.No.17-143, Diguva Street, Old pet, Chandragiri, Tirupati Dist

Please take notice that the petitioner filed the above matter I.P.No.32 of 2019 is posted to 09.02.2023 for your appearance and you have to appear before the above said Hon'ble court on that day either yourself or through your advocate. In the event of your failure the matter will be decided exparte.

Hearing Date : 09.02.2023

Y.BHASKARAIAH
Advocate, Tirupati

బడ్జెట్‌లో విద్యకు మొండిచేయి



నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

తిరుచానూరు: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా మొండిచేయి చూపిందని ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సుందర్‌రాజు, చిన్నా తెలిపారు. వారు గురువారం విద్యారంగానికి అరకొర కేటాయింపులను వ్యతిరేకిస్తూ ఎస్వీయూలో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యారంగానికి జీడీపీలో 6 శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్పినా 2.5 శాతం కేటాయించడం దారుణమన్నారు. గత బడ్జెట్‌తో పోలిస్తే 0.12 శాతం పెరిగినట్లు అనిపిస్తున్నా ఈ నిధులు విద్యారంగానికి ఏమాత్రమూ సరిపోవన్నారు. నాయకులు చంద్ర, వంశీ, బీసన్న తదితరులు పాల్గొన్నారు.



